క్లుప్తంగా

స్వేరోస్ జిల్లా కమిటీ ఎన్నిక

తొర్రూరు : స్వేరోస్ ఇంటర్నేషనల్ జిల్లా నూతన కమిటీని శనివారం డివిజన్ కేంద్రంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా బాషపంగు మహేందర్, ప్రధాన కార్యదర్శిగా చిర్ర సతీష్‌గౌడ్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా నెమ్మది రమేష్, మంగళపల్లి త్యాగరాజు, అధికార ప్రతినిధిగా వేల్పుల నాగరాజు, కోశాధికారిగా పుల్లూరి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శులుగా దాసరి సతీష్, బొల్లికొండ రాజ్‌కుమార్‌లు ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులు మారపల్లి మనోజ్, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్ శనిగరం శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో చేపట్టారు.

కాంగ్రెస్‌లో చేరిక



మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ మండలంలోని జరుపులతండా గ్రామ పంచాయతీ పరిధిలోని బీఆర్ఎస్ మాజీ వార్డు సభ్యులు బోడ వీరు, జరుపుల శ్రీను, బోడ నాగతోపాటుగా మరో 20 మంది శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మద్ది వెంకటరెడ్డి, బోడ లచ్చు నాయక్, బోడ కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

కొవ్వొత్తులతో శాంతిర్యాలీ



కేసముద్రం : కశ్మీర్‌లోని పహెల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మృతిచెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ మున్సిపాలిటీలోని గాంధీసెంటర్ నుంచి పరలోక ప్రార్థన సాహసం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా కేసముద్రం జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మురళీధర్‌రాజు, పాస్టర్ జాన్ మహబూబ్, కేసముద్రం మార్కెట్ డైరెక్టర్లు ఎండీ అయూబ్‌ఖాన్, యాదగిరి, పాస్టర్స్ శ్రీధర్, లాల్‌సింగ్, బనిషెట్టి వెంకటేష్, విజయ, జోసెఫ్, జాన్‌వెస్లీ, రాజు, రాజేంద్రప్రసాద్, ప్రవీణ్, ప్రభాకర్, లక్ష్మణ్, నాగరాజు, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీపై ఇనుప జాలీ ఏర్పాటు



మహబూబాబాద్ : ప్రమాదకరంగా ఉన్న డ్రెయినేజీపై త్వరలోనే స్లాబ్ నిర్మాణం చేస్తామని మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ తెలిపారు. మానుకోట పరిధిలోని 36 వార్డులో తొమ్మిది పోర్షన్‌కు వెళ్లే దారి మలుపు వద్ద డ్రెయినేజీ ప్రమాదకరంగా ఉంది. ఈక్రమంలో 26వతేదీన సాక్షి దినపత్రికలో 'నోరు తెరిచిన మోరీ' అనే కథనం ప్రచురితమైంది. కమిషనర్ వెంటనే స్పందించి ప్రమాదం జరగకుండా తగు ఏర్పాట్లు చేయాలని శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణాకర్‌ను ఆదేశించారు. కాల్వలను కూడా శుభ్రం చేసి ప్రమాదం జరుగకుండా రాళ్లు ఇతరత్రా ఏర్పాటు చేశారు. మోరీపై స్లాబ్ నిర్మాణంతో పాటు ప్రమాదాలు జరుగకుండా తగు ఏర్పాట్లు చేస్తామన్నారు.

సాక్షి స్పందన

మైనర్లు వాహనాలు నడపొద్దు

డోర్నకల్ : వాహనాలు నడిపే మైనర్లపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డోర్నకల్ సీఐ బి.రాజేష్ హెచ్చరించారు. మైనర్లు ప్రమాదకంగా వాహనాలు నడుపుతుండటంపై సాక్షి దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో పోలీసులు స్పందించి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ముమ్మరంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. వాహనాలు నడుపుతున్న పలువురు మైనర్లను పట్టుకుని వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనాలను నడిపే మైనర్లపై చర్యలు తీసుకుంటామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని సీఐ హెచ్చరించారు.

ఆర్థికసాయం

తొర్రూరు రూరల్ : మండలంలోని చెర్లపాలెంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వడదెబ్బతో మృతి చెందిన అనుమాండ్ల ప్రేమలత కుటుంబాన్ని, చెవుల నర్సయ్య కుటుంబాన్ని శనివారం బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా వెలికట్టకు చెందిన దడిగల రాములమ్మ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు చేయూతనందించారు. కాంగ్రెస్ మహిళా నాయకురాలు మాలోత్ సునీత-రాజేందర్ రూ.5 వేలు, మరో నాయకుడు దేశగాని భిక్షపతి గౌడ్ బియ్యం అందించారు

తాగునీటికి తండ్లాట

- నిలిచిపోయిన భగీరథ నీరు
- ఇబ్బందులు పడుతున్న స్థానికులు



ట్యాంకర్‌తో తాగునీటిని సరఫరా చేస్తున్న సిబ్బంది

బయ్యారం : ఓ వైపు ఎండలు మండుతున్నాయి.. మరో వైపు తాగునీటి అందుబాటులో లేకపోవడంతో బయ్యారం, గార్ల మండల వాసులు ఇబ్బందులు ఎదుర్కొవల్సి వస్తోంది.బయ్యారం, గార్ల మండలాల్లోని పలు గ్రామాలకు భద్రాద్రి జిల్లా నుంచి మిషన్ భగీరథ పైపులైన్ ద్వారా తాగునీరు సరఫరా అవుతుంది. వారంరోజుల క్రితం భద్రాద్రి జిల్లాలో భగీరథ పథకం మరమ్మతులకు రావడంతో అప్పటి నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. మిషన్ భగీరథ పథకం ద్వారా క్రమం తప్పకుండా నీటి సరఫరా అవుతుండటంతో రెండు మండల్లాలోని పలు పంచాయతీల్లో గతంలో ఉన్న తాగునీటి వనరులపై అధికారులు దృష్టి సారించడం లేదు. దీంతో పలు గ్రామాల్లో ఇప్పటికిప్పుడు నీటి సరఫరా చేయాలంటే మోటర్లు, పైపులైన్ల మరమ్మతులు చేసే పరిస్థితి లేకపోవడంతో ప్రజలు తాగునీటి కోసం బోర్లు, చేతి పంపులపై ఆధారపడుతున్నారు.అధికారులు స్పందించి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా..

రెండు మండల్లాలోని పంచాయతీల్లో ఉన్న వాటర్‌ట్యాంకు ద్వారా రెండు రోజులుగా తాగునీరును సరఫరా చేస్తున్నారు. అయితే గ్రామాల్లో అవసరాలకు తగ్గట్టుగా నీటి సరఫరా జరగటం లేదని పలువురు పేర్కొంటున్నారు. గ్రామాల్లోని మినరల్‌వాటర్ ప్లాంట్లలో నగదు వెచ్చించి తాగునీటిని కొనుగోలు చేసుకుంటున్నారు.

మరమ్మతుతోనే నీరుబంద్

భద్రాద్రికొత్తగూడెం జిల్లా టేకులపల్లి–ఇల్లెందు మండలాల సరిహద్దులో మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతుకు రావటంతో బయ్యారం, గార్ల మండలాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ప్రస్తుతం మరమ్మతు పనులు నడుస్తున్నాయి. మరో నాలుగు రోజుల తర్వాత నీటి సరఫరా కొనసాగుతుంది.

– శ్రీజ, ఇరిగేషన్, జేఈ

వైభవంగా మాకుల వెంకన్న పారువేట



స్వామివారి పారువేటలో పాల్గొన్న భక్తులు

మరిపెడ : మరిపెడ పరిధిలోని మాకుల వేంకటేశ్వర స్వామి పారువేట (ఎడ్లబండ్ల ప్రదర్శన) అత్యంత వైభవంగా జరిగింది. ప్రతి ఏటా జరిగే ఈ వేడుకలు మహబూబాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, ఉమ్మడి వరంగల్ నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు. పదిరోజులుగా ఈ ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు, కళ్యాణం జరిగింది. శనివారం పారువేట నిర్వహించారు. ఆలయం సమీపంలోనే మారెమ్మతల్లి ఆలయం ఉంది. ఈ ఆలయంలో భక్తులు తమ కోరికలు తీర్చుకొని స్వామివారిని దర్శించుకుంటారు. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్, స్టేట్ ఫైనాన్స్ కమిటీ సభ్యుడు నెహ్రూ నాయక్‌లు హాజరయ్యారు. జాతరలో ఒక రికొకరు మిఠాయి తినిపించుకొని పారువేటలో పాల్గొన్నారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పోలీసులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేశారు.

క్వారీ యజమానులపై చర్య తీసుకోవాలి

- బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్



నిరసన వ్యక్తం చేస్తున్న తండావాసులు

నెల్లికుదురు : మండలంలోని నల్లగుట్ట తండా శివారులో నిర్వహిస్తున్న క్రషర్ క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్ అన్నారు. మోతాదుకు మించి పెద్ద శబ్దంతో బాంబుల బ్లాస్టింగ్ చేయడంతో గిరిజనులు అతాకుతలం అవుతున్నారని శనివారం క్రషర్ క్వారీ గేటు ఎదుట తండావాసులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలే జాతీయ కమిషన్‌కు ఢిల్లీలో ఫిర్యాదు చేయగా మైనింగ్, రెవెన్యూ శాఖ అధికారులు తూతూ మంత్రంగా విచారణ చేసి చేతులు దులుపుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గిరిజనులు, మాజీ సర్పంచ్ బీముడు, హచ్చు నాయక్, శ్రీను, రమేష్, కన్నయ్య పాల్గొన్నారు.

భవిష్యత్ గులాబీ జెండాదే..

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవిత, రెడ్యానాయక్

చిన్నగూడూరు : కాంగ్రెస్ ఏడాదిన్నర పాలన చూసి ప్రజలు విస్తుపోయారని, భవిష్యత్ గులాబీ జెండా దేనని.. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పేర్కొన్నారు. శనివారం చిన్నగూడూరు మండలం ఉగ్గంపల్లిలోని మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ నివాసంలో ఉగ్గంపల్లి జీపీ పరిధిలోని దూమ్యాతండాకు చెందిన పది కుటుంబాలు కవిత, రెడ్యా నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా లేరన్నారు. ఆరు గ్యారంటీలతో అబద్దాలు చెప్పి గద్దెనెక్కారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో బానోత్ శ్రీపాల్, భూక్య బాలు, ఆంగోత్ రమేష్, ఆంగోత్ హాము తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆయూబ్‌పాషా, భర్తాపురం కొమిరెల్లి, బీసు మల్లేశం, బెల్లంకొండ వెంకన్న, నూకల గంగరాజు, గుగులోత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

రైల్లోంచి పడి మహిళకు తీవ్రగాయాలు

మహబూబాబాద్ రూరల్ : ప్రమాదవశాత్తు రైల్లోంచి పడి ఓ మహిళకు తీవ్ర గాయాలైన సంఘటన మహబూబాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలోని రెండు గుట్టల ప్రాంతంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. బాధితురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. కురవి మండలం బాల్యతండా గ్రామానికి చెందిన బానోత్ మాలి తన కుమార్తెతో హైదరాబాద్‌కు వెళ్లింది. తిరుగు ప్రయాణంలో మాలి తనతో పాటు బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం సాయంత్రం ఇంటికి బయలుదేరింది. ఈ క్రమంలో రైలు మహబూబాబాద్ రైల్వే స్టేషన్ చేరుకోక ముందే రైల్లో ఉన్న కొందరు రైల్వే స్టేషన్ వచ్చిందని చెప్పగానే ఆందోళనకు గురై ఆమె రైలు దిగే ప్రయత్నం చేసింది. వేగంగా వెళ్తున్న రైలు రెండు గుట్టల ప్రాంతంలో డౌన్ లైన్‌లో జారికింద పడిపోయింది. ఈ ప్రమాదంలో ఆమెకు తీవ్ర గాయాలు కాగా వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



దోర్నకల్: తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎంఈఓ



కురవి: బలపాలలో..

దోర్నకల్ : ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన అందుతుందని మండల విద్యాధికారి ఆంగోత్ లక్ష్మా నాయక్ పేర్కొన్నారు. డోర్నకల్‌లోని పలు వీధులతో పాటు శివారు తండాల్లో శనివారం నిర్వహించిన బడిబాటలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఎంఈఓ, ఉపాధ్యాయులు కలిసి అవగాహన కల్పించారు. జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బండి నర్సింహారావు, ఉపాధ్యాయులు అప్పిరెడ్డి, సోమనబోయిన శ్రీనివాస్, సాహెబ్‌అలీ, రవికుమార్, వెంకట్రావ్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను చేర్పించే బాధ్యత మీది..

కురవి : పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించే బాధ్యత మీది (తల్లిదండ్రులు)అని..బోధన బాధ్యత మాది అని.. నాణ్యమైన విద్యను ఉచితంగా అందిస్తామని బలపాల ప్రాథమిక పాఠశాల హెచ్ఎం తేలుకుంట్ల సునీత హామీ ఇచ్చారు. శనివారం మండలంలోని బలపాల గ్రామంలో వేసవి సెలవుల్లో బడిబాటలో భాగంగా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి, మీ పిల్లల్ని ప్రభుత్వ బడిలో చేర్పించాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మమత, జ్యోతి, రామారావు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



పోటీలు ప్రారంభిస్తున్న దుర్గాప్రసాద్ తదితరులు

గార్ల : క్రీడలు శారీరక, మానసికోల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని పుల్లూరులో నిర్వహించే ఖమ్మం, మహబూబాబాద్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆసక్తి గల క్రికెట్ క్రీడాకారులు ఈ సెల్ నంబర్లు 98662 07484, 91338 76933, 73298 20067 లలో సంప్రదించి తమ టీం ఎంట్రీలను నమోదు చేసుకోవాలని క్రీడల నిర్వాహకులు బానోత్ సురేష్ వెల్లడించారు.

క్రికెట్‌తో ఉజ్వల భవిష్యత్

గూడూరు : క్రికెట్‌లో రాణించిన వారికి ఉజ్వల భవిష్యత్ లభిస్తుందని మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా మేనేజ్‌మెంట్ చైర్మన్ నూనావత్ రమేశ్ నాయక్ అన్నారు. స్థానిక క్రీడా మైదానంలో ధన్‌రాజ్ స్మారకార్థం ప్రారంభమైన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు శనివారం నాటికి మూడో రోజు చేరుకున్నాయి. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఆదిల్‌సింగ్, షాకీర్‌లకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును చైర్మన్ అందించారు. కార్యక్రమంలో క్రీడా మేనేజ్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు పాటుపడాలి

మహబూబాబాద్ రూరల్ : తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా, కుల సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలోని వీఆర్ఎన్ గార్డెన్స్‌లో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు నిర్వహిస్తున్నామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, జేఏసీ నాయకులు చుంచు శ్రీశైలం పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ సదస్సు విజయవంతం చేయాలని కోరుతూ మహబూబాబాద్ బార్ అసోసియేషన్ హాలులో శనివారం న్యాయవాదులను కలిసి కరపత్రాలు విడుదల చేసి, మాట్లాడారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచందర్ నాయక్, ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే మురళీనాయక్, హాజరవుతారని పేర్కొన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రేమ్‌చందర్, సిద్ధార్థ, న్యాయవాదులు మహేందర్, పాల్గొన్నారు.

తొర్రూరు రూరల్ : ఈ నెల 29న మహబూబాబాద్‌లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు చిట్టిమళ్ల మహేష్ కోరారు. శనివారం మండలంలోని గోపాలగిరి, చీకటాయపాలెం గ్రామాల్లో కరపత్రాలను ఆవిష్కరించారు.

స్పెషలిస్ట్ వైద్యులను వెంటనే నియమించాలి

గార్ల : స్థానిక సీహెచ్‌సీలో స్పెషలిస్ట్ వైద్యులను వెంటనే నియమించి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీహెచ్‌సీ ఆస్పత్రిలో స్పెషలిస్ట్ వైద్యుల పోస్టులను భర్తీ చేయడంలో విఫలం చెందిందని ఆరోపించారు. సమావేశంలో మండల కార్యదర్శి అలువాల సత్యవతి, వి.పెద్దవెంకటేశ్వర్లు, బి.లోకేశ్వరరావు, జి.రాజారావు పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీలో ఇంటి నిర్మాణ అనుమతుల జారీకి చేతివాటం ప్రదర్శిస్తున్న అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి శనివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలు ఇంటి నిర్మాణం కోసం ఇబ్బందులు పడుతుంటే మున్సిపల్ అధికారులు అవినీతికి పాల్పడి అనుమతులు ఇస్తున్నారని ఆరోపించారు.

కరపత్రాల ఆవిష్కరణ

మరిపెడ రూరల్ : మహబూబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాలులో నేడు నిర్వహించనున్న

మే డేను జయప్రదం చేయండి

కేసముద్రం : ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని (మే డే) జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పెద్దమోరితండా జీపీ శివారు కొత్తూరులో జరిగిన సీపీఐ మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బహుళజాతి సంస్థలకు వత్తాసు పలుకుతుందన్నారు. పార్టీ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ఇమామ్, ఉపేందర్, సామ సారయ్య, సుధాకర్, గురువయ్య, నరేందర్, వీరస్వామి, రవి పాల్గొన్నారు.

నెహ్రూసెంటర్ : కార్మికుల హక్కుల కోసం పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు హలావత్ లింగన్న, జిల్లా అధ్యక్షుడు పర్వత కోటేష్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని భట్టు అంజయ్య భవన్‌లో మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎండీ జబ్బార్, తెల్లబబోయిన లక్ష్మయ్య, సురేష్, లింగన్న, రామూర్తి, ఉప్పలయ్య, వీరభద్రం, ఉపేందర్ పాల్గొన్నారు.

ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దుతా..

- ఏఎంసీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ సుధాకర్, పాల్గొన్న జేడీ, డీడీఎం

మహబూబాబాద్ రూరల్ : మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌ను ఆదర్శ మార్కెట్‌గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఏఎంసీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం శనివారం ఏర్పాటు చేయగా సుధాకర్ మాట్లాడారు. వచ్చేనెల 8వ తేదీ నుంచి పేమెంట్ ఇంటిగ్రేటెడ్ మిషన్ ద్వారా పంట ఉత్పత్తుల కొనుగోళ్లు జరిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వర్షం వచ్చినప్పుడు పంట ఉత్పత్తులు తడిసి రైతులు అవస్థలు పడకుండా చూస్తామని పేర్కొన్నారు. నూతన కవర్ షెడ్డు నిర్మాణం, శిథిలమైన ఏఎంసీ భవనం స్థానంలో కొత్త భవనం నిర్మాణం, రైతు విశ్రాంతి భవన నిర్మాణంపై ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. వ్యాపారులు కొనుగోళ్లు పూర్తయ్యాక రైతులకు మార్కెట్ ఆవరణలోనే డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. మార్కెట్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహణపై పరిశీలన చేసి పాత టెండర్ రద్దు చేసి కొత్తగా టెండర్ పిలుస్తామని తెలిపారు. ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, మార్గాల ఏర్పాటుపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఉప్పల శ్రీనివాసులు, వరంగల్ డీడీఎం పద్మావతి, మానుకోట ఏఎంసీ చైర్మన్ మదన్ గోపాల్ లోయ, ఏఎంసీ డైరెక్టర్లు, వ్యాపారులు పాల్గొన్నారు.

'నేటి రజతోత్సవ సభకు తరలిరావాలి'



సమావేశంలో మాట్లాడుతున్న సీతామహాలక్ష్మి

నెల్లికుదురు: హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో నేడు (ఆదివారం) నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను కోరారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

దండుగా కదిలి రావాలి

పెద్దవంగర : ఎల్కతుర్తిలో నేడు నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు గులాబీ నాయకులు దండుగా తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పలు గ్రామాల్లో సభ పోస్టర్లను ఆవిష్కరించి, పలు వాహనాలకు అతికించారు. మండల ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న, మాజీ సర్పంచ్ వేముల రఘు, గ్రామ అధ్యక్షుడు బానోత్ శ్రీను, సీతా నాయక్, గోపాల్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ వాడొద్దన్నందుకు..

- బావిలో దూకి బాలిక ఆత్మహత్య



కల్యాణి మృతదేహం

గూడూరు : తల్లిదండ్రులు సెల్‌ఫోన్ ఎక్కువగా మాట్లాడొద్దు అంటున్నారనే క్షణికావేశంతో పరుగెత్తికెళ్లిన ఓ బాలిక తండా సమీపంలోని వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సంఘటన మండలంలోని తేజావత్ రాంసింగ్‌తండా శివారు గాంగ్ల తండాలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చాందావత్ రవినాయక్, పద్మ దంపతులకు కల్యాణి (16)తో పాటు కుమారుడు ఉన్నాడు. కొత్తగూడ మండల ఆశ్రమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కల్యాణి వేసవి సెలవులకు ఇంటికి వచ్చింది. ఉదయం నుంచి సెల్‌ఫోన్ మాట్లాడుతుండగా, ఎక్కువగా మాట్లాడరాదని తల్లిదండ్రులు మందలించారు. దీంతో క్షణికావేశానికి గురైన బాలిక వెంటనే పరుగెత్తు కెళ్లి ఇంటికి సమీపంలోని వ్యవసాయ బావిలో దూకింది. వెంటనే గుర్తించిన తల్లిదండ్రులు అరుస్తూ వెళ్లి చూడగా, కూతురు బావిలో దూకినట్లు గుర్తించారు. వారి అరుపులకు అక్కడికి చేరుకున్న తండావాసులు బావిలో దిగి, అప్పటికే మృతిచెందిన బాలికను పైకి తీసుకొచ్చారు. ఈ సంఘటనపై పోలీసులను అడగ్గా, సమాచారం ఉందని, కానీ ఫిర్యాదు అందలేదన్నారు. ఆదివారం కేసు వివరాలు తెలుపుతామన్నారు.

కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్ : దాడిచేసి ఓ వ్యక్తి వద్ద నుంచి డబ్బులు గుంజుకున్న ఘటనలో మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి మాజీ సర్పంచ్, మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని రూరల్ ఎస్సై వి.దీపిక శనివారం రాత్రి తెలిపారు. కంబాలపల్లికి చెందిన కారింగుల దాసు గ్రామంలోని బస్టాండ్ వద్ద నిలబడి ఉండగా మాజీ సర్పంచ్ సంద ఈరన్న, గ్రామస్తులు కడారి కొమురెల్లి, ఆవుల రాకేష్ తదితరులు ఆయనతో గొడవ పడ్డారు. ఈ క్రమంలో దాసు మెడపై దాడి చేసి, ద్విచక్ర వాహనాన్ని కిందపడవేసి అందులోని రూ.1.50 లక్షల గల నగదును ఎత్తుకుని వెళ్లారు.

దాడి ఘటనలో ఒకరిపై..

మహబూబాబాద్ మండలంలోని లక్ష్మీపురం (బి) గ్రామ పరిధిలో గల జిల్లెల్లగూడెనికి చెందిన బొల్లం శ్రీనివాస్, వాసం శ్రీకాంత్‌ల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ క్రమంలో శ్రీకాంత్ ఆగ్రహంతో శ్రీనివాస్ పై దాడిచేసి గాయపరిచాడు. కాగా పాత కక్షలను మనసులో పెట్టుకుని ఇద్దరి మధ్య ఘర్షణ జరిగిందని గ్రామస్తులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామని రూరల్ ఎస్సై వి.దీపిక శనివారం రాత్రి తెలిపారు.

బైకులు స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్

దంతాలపల్లి : మండలంతో పాటు తొర్రూరు సర్కిల్‌లో గల పలు గ్రామాల్లో ద్విచక్ర వాహనాలు దొంగతనం చేస్తున్న ముగ్గురిని అరెస్టు చేసి వారినుంచి నాలుగు బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై రాజు శనివారం తెలిపాడు. ఎస్సై తెలిపిన కథనం ప్రకారం..మండల కేంద్రానికి చెందిన బానోత్ భద్రుకు చెందిన బైక్ ఇటీవల చోరీకి గురైంది. అతడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేశామన్నారు. ఈ క్రమంలో అనుమానితులైన తొర్రూరు మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్, రాపాల మణికంట, దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామానికి చెందిన మిడుతపల్లి నవీన్‌ను విచారించగా బైక్‌లు దొంగతనం చేసినట్లు నిందితులు ఒప్పుకున్నారు. వారివద్ద నుంచి నాలుగు బైకులు స్వాధీనం చేసుకోని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

సంక్షిప్త సమాచారం

పూలే, అంబేడ్కర్ జన జాతర సభను విజయవంతం చేయాలని కేవీపీఎస్ మండల నాయకుడు బాణాల ఎల్లయ్య కోరారు. మండలంలోని గుండెపుడిలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో జన జాతర సభ ఆహ్వాన పత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ పూలే, అంబేడ్కర్ ఆశయ సాధనకు కేవీపీఎస్ కృషి చేస్తోందన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సూరబోయిన ఉప్పలయ్య, బోడపట్ల రాజశేఖర్, వడ్లకొండ గంగరాజు, సంఘం నాయకులు పాల్గొన్నారు.

డీసీసీ అధ్యక్షుడిని కలిసిన ఆత్మ చైర్మన్

మహబూబాబాద్ రూరల్ : కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డిని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి, మరిపెడ డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కామ సంజీవరావు, జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం ఉన్నారు.

'మతం పేరుతో రాజకీయాలు తగదు'

డోర్నకల్ : మతం పేరుతో రాజకీయాలు తగదని, కశ్మీర్ ఘటనను ముక్త కంఠంతో ఖండించాలని టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ కోరారు. డోర్నకల్‌లో శనివారం జరిగిన యూటీఎఫ్ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్‌లోని లయన్స్ భవనంలో జరిగే ఉద్యమ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు. జి.వివేక్, ఎం.శివప్రసాద్, నాయకులు శంకర్, సాహెబ్‌అలీ, శ్రీనివాసరావు, అమీన్ పాల్గొన్నారు.

పార్టీ బలోపేతంపై దృష్టి సారించాలి

డోర్నకల్ : గ్రామాల్లో బీజేపీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు దృష్టి సారించాలని బీజేపీ మండల రూరల్ ఇన్‌చార్జ్ మోతీలాల్ నాయక్ కోరారు. స్థానిక జైన్‌భవన్‌లో శనివారం నిర్వహించిన ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పూర్ణచందర్‌రావు, వెంకన్న, బానోత్ గణేష్ నాయక్, దేవా నాయక్, లక్ష్మినారాయణ, రెహమాన్ పాల్గొన్నారు.

నిధుల మంజూరు

నెల్లికుదురు : మండలంలో అకాల వర్షాలకు తెగిపోయిన ఆలేరు చెరువు కట్ట మరమ్మతు పనులకు రూ.49.50 లక్షలు మంజూరైనట్లు ఐబీ డీఈ రాందాస్ అన్నారు. ఆలేరు చెరువు కట్టను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు నాయిని సత్యపాల్‌రెడ్డితో పాటు గ్రామ రైతులతో కలసి శనివారం సందర్శించి పరిశీలించారు. డీఈ రాందాస్ మాట్లాడుతూ చెరువు కట్ట మరమ్మతులకు నిధులు మంజూరై అగ్రిమెంటు పూర్తయిందన్నారు. కార్యక్రమంలో ఏఈ సుష్మ, రైతులు పాల్గొన్నారు.